క్లుప్తంగా

చలివేంద్రం ప్రారంభం



చలివేంద్రం ప్రారంభిస్తున్న అదనపు కలెక్టర్

సూర్యాపేట అర్బన్ : వేసవి కాలంలో ప్రజల దాహార్తిని తీర్చేందుకు స్వచ్ఛంద సంస్థలు చలివేంద్రాలను ఏర్పాటు చేయాలని జిల్లా అదనపు కలెక్టర్, సూర్యాపేట మున్సిపల్ ప్రత్యేక అధికారి రాంబాబు అన్నారు. సుధాకర్ పీవీసీ సౌజన్యంతో స్వచ్ఛందంగా పట్టణంలోని 10 ప్రాంతాల్లో చలివేంద్రాలను ఏర్పాటు చేయడం అభినందనీయం అని తెలిపారు. శుక్రవారం కూరగాయల మార్కెట్‌లో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ బి.శ్రీనివాస్, సుధాకర్ పీవీసీ చీఫ్ అకౌంటెంట్ శర్మ, సానిటరీ ఇన్‌స్పెక్టర్ సారగండ్ల శ్రీనివాసు, ఏఈ.తిరుమలయ్య, ఎస్ఎస్ఆర్.ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

కనీస వేతనాలు ఇవ్వాలి

భానుపురి : జిల్లాలోని అంగన్‌వాడీలకు కనీస వేతనాలు రూ.24వేలు ఇవ్వాలని అంగన్‌వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా గౌరవ అధ్యక్షుడు వెంపటి గురూజీ అన్నారు. శుక్రవారం కలెక్టరేట్‌లో జిల్లా సంక్షేమాధికారి నరసింహారావుకు వినతిపత్రం అందజేసి మాట్లాడారు. కార్యక్రమంలో యూనియన్ జిల్లా అధ్యక్షురాలు తాటిపాముల నాగలక్ష్మి, వర్కింగ్ ప్రెసిడెంట్ తంతెనపల్లి సుజాత, కమల, అనసూర్య, శారద, రజిత, జ్యోతి రమాదేవి, చంద్రకళ, శ్రీదేవి, బాణాల పద్మ పాల్గొన్నారు.

పులితండాలో ముగిసిన శ్రీచాంపూలాల్ జాతర



జాతరకు హాజరైన భక్తులు

చివ్వెంల : చివ్వెంల మండల పరిధిలోని పులితండాలో జరుగుతున్న శ్రీచాంపూలాల్ జాతర శుక్రవారం ముగిసింది. రెండు రోజుల పాటు జరిగిన ఈ జాతరకు భక్తులు అధిక సంఖ్యలో హాజరై మొక్కులు చెల్లించుకున్నారు.

కొనుగోళ్లు ప్రారంభించాలి

తుంగతుర్తి : ఐకేపీ ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో కాంటాలను వెంటనే ప్రారంభించాలని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు తాటికొండ సీతయ్య అన్నారు. శుక్రవారం రామన్నగూడెం తండాలోని ఐకేపీ వద్ద నిరసన వ్యక్తం చేసి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు గాజుల యాదగిరి, అంగోతు నరేష్, కాంతమ్మ, రాములు, బుక్యా ధర్మ, సేవ్య, వీరు, రవి, రైతులు తదితరులు పాల్గొన్నారు.

పనుల పరిశీలన



పనులను పరిశీలిస్తున్న అధికారులు

చివ్వెంల : దురాజ్‌పల్లి శ్రీ లింగమంతులస్వామి (పెద్దగట్టు) ఆలయ అభివృద్ధికి ప్రభుత్వం మంజూరు చేసిన రూ.1.50 కోట్ల వ్యయంతో చేపడుతున్న పనులను అధికారులు శుక్రవారం పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్, దేవాదాయ శాఖ అధికారులు పాల్గొన్నారు.

మహాత్మా జ్యోతిబా ఫూలేకు నివాళి

సూర్యాపేట, తుంగతుర్తి నియోజకవర్గాల్లో మహాత్మా జ్యోతిబా పూలే జయంతిని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పూలే చిత్రపటాలకు, విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం పలువురు మాట్లాడుతూ అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం పాటుపడిన పూలేను ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని పిలుపునిచ్చారు. వేడుకల్లో అధికారులు, ప్రజాప్రతినిధులు, ఆయా గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.

– సాక్షి నెట్‌వర్క్



తుంగతుర్తి : జ్యోతిబా పూలే విగ్రహానికి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే సామేల్



తిరుమలగిరి : తొండ గ్రామంలో జయంతి వేడుకలో పాల్గొన్న విద్యార్థులు



చివ్వెంల : సూర్యాపేట జిల్లా కోర్టులో పూలే చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న న్యాయవాదులు



సూర్యాపేటటౌన్ : జ్యోతిబా పూలే జయంతి వేడుకలో పాల్గొన్న టీపీటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు రామనర్సయ్య, తదితరులు



నాగారం : ఫణిగిరిలో జ్యోతిబా పూలే విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే సామేల్, తదితరులు



సూర్యాపేట అర్బన్ : నివాళులర్పిస్తున్న అదనపు కలెక్టర్ రాంబాబు



ఆత్మకూర్ (ఎస్) : నివాళులర్పిస్తున్న ఉపాధ్యాయులు



అర్వపల్లి : పూలే చిత్రపటానికి నివాళులర్పిస్తున్న నాయకులు



పెన్‌పహాడ్ : నివాళులర్పిస్తున్న ఎంపీడీఓ వెంకటేశ్వరరావు



నూతనకల్ : మండల పరిషత్ కార్యాలయంలో..



మద్దిరాల : తహసీల్దార్ కార్యాలయంలో..

ఈదురుగాలులతో నష్టం

అర్వపల్లి : జాజిరెడ్డిగూడెం మండల వ్యాప్తంగా గురువారం రాత్రి వీచిన భారీ ఈదురుగాలులకు మామిడి, నిమ్మ రైతులు నష్టపోయారు. ఆయా తోటలలో చెట్లకు కాయలు రాలిపోయాయి. మరి కొద్ది రోజులలో మామిడికాయలు చేతికందనున్న సమయంలో ఈదురు గాలులు రావడంతో రైతులకు నష్టం వాటిల్లింది. అర్వపల్లి, సీతారాంపురం, అడివెంల, తిమ్మాపురం, కాసర్లపహాడ్, పర్సాయపల్లి, జాజిరెడ్డిగూడెం, కోడూరు, కొమ్మాల తదితర గ్రామాలలో మామిడి, నిమ్మతోటలు దెబ్బతిన్నాయి. తమను ఆదుకోవాలని శుక్రవారం బాధిత రైతులు అధికారులకు వినతిపత్రాలు అందజేశారు.

వాసుదేవరావు వర్ధంతి

అర్వపల్లి : శ్రీకాకుళ గిరిజన రైతాంగ సాయుధ పోరాటయోధుడు, సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ రాష్ట్ర నాయకుడు పైలా వాసుదేవరావు 15వ వర్ధంతిని శుక్రవారం జాజిరెడ్డిగూడెంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పీడీఎస్‌యూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు పోలెబోయిన కిరణ్, న్యూడెమోక్రసీ సబ్ డివిజన్ నాయకుడు పెదలింగయ్య, వడకాల బయ్యన్న, మధుకర్, అచ్యుత్, నవీన్ పాల్గొన్నారు.

నాగారం : శ్రీకాకుళ గిరిజన రైతాంగ సాయుధపోరాట యోధుడు, సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ సీనియర్ నాయకుడు పైలా వాసుదేవరావు ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఏఐకేఎంఎస్ జిల్లా కార్యదర్శి బొడ్డు శంకర్ అన్నారు. శుక్రవారం వాసుదేవరావు వర్ధంతి సందర్భంగా మండల పరిధిలోని డి.కొత్తపల్లి గ్రామంలో ఆయన చిత్రపటానికి పులమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పీడీఎస్‌యూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు పోలెబోయిన కిరణ్, మాజీ సర్పంచ్ యానాల సుధాకర్‌రెడ్డి, పెరమళ్ల సత్తయ్య, గంద్ర కళింగారెడ్డి, బయ్యం లింగయ్య, ఏనుగుల లింగస్వామి, జానయ్య, సత్యనారాయణ పాల్గొన్నారు.

డ్రగ్స్ నివారణపై అవగాహన

నాగారం : సైబర్ నేరాల నియంత్రణ పట్ల ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని ఎస్‌ఐ ఐలయ్య అన్నారు. శుక్రవారం నాగారం మండల కేంద్రంలో ప్రజలకు డ్రగ్స్, గంజాయిం, సైబర్ నేరాలు, ఆన్‌లైన్ బెట్టింగ్, రోడ్డు ప్రమాదాల నివారణపై పోలీస్ కళా బృందంతో అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ వెంకన్న, పోలీసు సిబ్బంది శ్రీనివాస్, నరేష్, కమలాకర్, నరేష్, వీరన్న, కళాబృందం ఇన్‌చార్జ్ యల్లయ్య, గోపయ్య, తదితరులు పాల్గొన్నారు.

హాస్టల్‌లో కూరలు సరిగా లేవని..

- బయట నుంచి కూరలు తెచ్చుకొని అన్నం తిన్న విద్యార్థులు
- ప్రిన్సిపల్ ఆగ్రహించారని ఆందోళన

సూర్యాపేటటౌన్ : హాస్టల్‌లో కూరలు సరిగా లేకపోవడంతో బయటి నుంచి కూరలు కొనుక్కొని వచ్చి అన్నం తింటే ప్రిన్సిపల్ తమపై ఆగ్రహం వ్యక్తం చేశాడని జిల్లా కేంద్రంలోని చివ్వెంల సాంఘిక సంక్షేమ బాలుర గురుకుల పాఠశాల విద్యార్థులు ఆవేదన వ్యక్తం చేశారు. శుక్రవారం వారు ఆ పాఠశాల ఎదుట ఆందోళన చేసి విలేకరులతో మాట్లాడారు. బుధవారం రాత్రి హాస్టల్‌లో కూరలు సరిగాలేకపోవడంతో బయటి నుంచి కూరలు కొనుక్కొని వచ్చి, హాస్టల్ కిచెన్‌లో మిగిలిన అన్నం తిన్నామని విద్యార్థులు తెలిపారు. అయితే ప్రిన్సిపల్ ఆగ్రహం వ్యక్తం చేసి తమపై దొంగతనం ఆరోపణ మోపారని, తమను రెండు గంటల పాటు బయట నిలబెట్టాడని, అంతేకాకుండా గురువారం జరిగిన హిందీ వార్షిక పరీక్ష రాయకుండా చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయాన్ని తమ తల్లిదండ్రుల దృష్టికి తీసుకెళ్లామని చెప్పారు. తమను ఇబ్బందులకు గురి చేసిన ప్రిన్సిపల్, సిబ్బందిపై ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ విషయమై ప్రిన్సిపల్‌ను ఫోన్‌లో సంప్రదించడానికి ప్రయత్నించగా ఫోన్ కలవలేదు.



మీడియాకు వివరాలు తెలియజేస్తున్న విద్యార్థులు

పేదల ఆకలి తీర్చడమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యం

సూర్యాపేట : పేదల ఆకలి తీర్చడమే ప్రభుత్వ లక్ష్యమని తెలంగాణ పర్యాటక అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ పటేల్ రమేష్‌రెడ్డి అన్నారు. శుక్రవారం సూర్యాపేట మండలంలోని దాసాయిగూడెంలో మాదన్ హుస్సేన్ ఇంటిలో రేషన్ బియ్యంతో వండిన భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ వైస్ చైర్మన్ గట్టు శ్రీను, ముదిరెడ్డి రమణారెడ్డి, కట్కూరి మమతారెడ్డి, సందీప్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి, వెంకన్ననాయక్, వల్దాసు దేవేందర్, పిల్లల రమేష్‌నాయుడు, తండు శ్రీనివాస్, యాట వెంకన్న ఉపేందర్, కరుణాకర్ రెడ్డి, ధర్మానాయక్ తదితరులు పాల్గొన్నారు.



హుస్సేన్ కుటుంబ సభ్యులతో కలిసి భోజనం చేస్తున్న రమేష్‌రెడ్డి

సమతుల ఆహారంతో ఆరోగ్యం

మద్దిరాల : సమతుల ఆహారంతోనే బాలింతలు, గర్భిణులు, చిన్నారులు ఆరోగ్యంగా ఉంటారని సీడీపీఓ శ్రీజ అన్నారు. శుక్రవారం గుమ్మడవెల్లిలోని అంగన్‌వాడీ కేంద్రంలో ఏర్పాటు చేసిన పోషణ్ పక్షం కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ సూపర్‌వైజర్ అనురాధ, అంగన్‌వాడీ టీచర్లు, తదితరులు పాల్గొన్నారు.

అర్వపల్లి : అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా అందించే పౌష్టికాహారాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఐసీడీఎస్ మండల సూపర్‌వైజర్ అనిత కోరారు. రామన్నగూడెం అంగన్‌వాడీ కేంద్రంలో శుక్రవారం పోషణ్ అభియాన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్ అనిరెడ్డి పుష్పలత, ఏఎన్ఎం గిరిజ, ఆశా కార్యకర్త శైలజ పాల్గొన్నారు.

ఆత్మకూర్ (ఎస్) : శెట్టిగూడెం గ్రామంలో పోషణపక్షంలో భాగంగా శుక్రవారం చిరుధాన్యాల ప్రాముఖ్యతపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్ మంజుల, ఆశా కార్యకర్త సామ్రాజ్యం తదితరులు పాల్గొన్నారు.

చిరుధాన్యాలపై అవగాహన

తుంగతుర్తి : చిరుధాన్యాలను తీసుకుంటే గర్భిణులు, బాలింతలు ఆరోగ్యంగా ఉంటారని అంగన్వాడీ టీచర్లు అన్నారు. శుక్రవారం కొత్తగూడెం, అన్నారం గ్రామాల్లోని అంగన్‌వాడీ కేంద్రాల్లో గర్భిణులకు చిరుధాన్యాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు మంగమ్మ, కలమ్మ, భాగ్యమ్మ, ఉమా, లక్ష్మీబాయి, శారద పాల్గొన్నారు.

హరితహారం మొక్కలు దగ్ధం

మద్దిరాల : మద్దిరాలలోని 365 జాతీయ రహదారి వెంట విద్యుత్ సబ్‌స్టేషన్ సమీపంలో శుక్రవారం ప్రమాదవశాత్తు నిప్పంటుకుని హరితహారం మొక్కలు దగ్ధమయ్యాయి. సంబంధిత అధికారులు స్పందించి కాలిన మొక్కల స్థానంలో కొత్త మొక్కలను నాటించాలని ప్రజలు కోరుతున్నారు.

ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య

- ఎమ్మెల్యే మందుల సామేల్

తిరుమలగిరి : ప్రభుత్వ పాఠశాలల్లోనే సుశిక్షితులైన ఉపాధ్యాయులు ఉంటారని, నాణ్యమైన విద్య అందుతుందని ఎమ్మెల్యే మందుల సామేల్ అన్నారు. శుక్రవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ఎదుట ఇంటింటికీ మన తిరుమలగిరి బడి కర పత్రాలు, బ్యానర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. బడి ఈడు పిల్లలందరినీ ప్రభుత్వ పాఠశాలల్లోనే చేర్పించాలని, ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం విద్యకు అధిక ప్రాధాన్యం ఇస్తోందని తెలిపారు. ప్రభుత్వ పాఠశాల్లో ఉచితంగా విద్య, మధ్యాహ్న భోజనం, పాఠ్య పుస్తకాలు, యూనిఫామ్ అందుతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ ఎల్సోజు చామంతినరేష్, హెచ్ఎం దామెర శ్రీనివాస్, ఉపాధ్యాయులు సోమయ్య, శ్రీనివాసాచారి, జానయ్య, కంఠం గౌడ్, యాదయ్య, తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎమ్మెల్యే సామేల్

బొమ్మగాని వెంకటయ్య జీవితం ఆదర్శణీయం



నివాళులర్పిస్తున్న నాయకులు

సూర్యాపేట అర్బన్ : స్వాతంత్ర్య సమరయోధుడు, తెలంగాణ సాయుధ పోరాట యోధుడు బొమ్మగాని వెంకటయ్య జీవితం నేటి తరానికి ఆదర్శణీయమని సీపీఐ పట్టణ కార్యదర్శి బూర వెంకటేశ్వర్లు అన్నారు. శుక్రవారం పట్టణంలోని ధర్మభిక్షం భవన్‌లో బొమ్మగాని వెంకటయ్య వర్ధంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి గీత పనివారల సంఘం రాష్ట్ర కార్యదర్శి బొమ్మగాని శ్రీనివాస్, సీపీఐ పట్టణ కార్యదర్శి బూర వెంకటేశ్వర్లు పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో ఐఏఎల్ జిల్లా కార్యదర్శి తొగటి మురళి, టైలర్ యూనియన్ అధ్యక్షుడు దీకొండ శ్రీనివాస్, ఎల్‌బీసీ నాయకులు వెంకట్ రెడ్డి, గీత కార్మికుల నాయకులు అనంతుల జానయ్య, ఏఐవైఎఫ్ పట్టణ అధ్యక్షుడు బూర సైదులు, మహిళా సంఘం అధ్యక్షురాలు దేశగని హేమలత, శ్రీనివాస్ పాల్గొన్నారు.

కంటి వైద్యసేవలను సద్వినియోగం చేసుకోవాలి

తాళ్లగడ్డ (సూర్యాపేట) : సూర్యాపేట లయన్స్ క్లబ్ కంటి ఆస్పత్రిలో ఏర్పాటు చేసిన లేజర్ ప్యాకో మిషన్ సదుపాయాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని లయన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ డైరెక్టర్ బాబురావు అన్నారు. శుక్రవారం పట్టణంలోని జమ్మిగడ్డలో లయన్స్ క్లబ్ కంటి ఆస్పత్రిలో లేజర్ ప్యాకో మిషన్‌ను ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ చైర్మన్ దోసపాటి గోపాల్, డిస్ట్రిక్ట్ గవర్నర్ మదన్ మోహన్ రావు, గోలి అమరేందర్ రెడ్డి, జగన్మోహన్, ఆర్గనైజింగ్ సెక్రటరీ రాజేంద్రప్రసాద్, అడ్మినిస్ట్రేషన్ ఆఫీసర్ పటేల్ నరసింహారెడ్డి, ట్రెజరరీ తిరుమల శ్రీనివాస రెడ్డి ఉపాధ్యక్షుడు వెంకటేశ్వరరావు, నూకల వెంకటరెడ్డి, మేనేజర్ తల్లాడ మల్లికార్జున్, డాక్టర్ క్రాంతి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



లేజర్ ప్యాకో మిషన్‌ను ప్రారంభిస్తున్న బాబురావు, తదితరులు

ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం



అర్వపల్లి : తిమ్మాపురంలో ఐకేపీ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న తహసీల్దార్

తిరుమలగిరి : రైతులు నాణ్యమైన ధాన్యాన్ని తీసుకొచ్చి మద్దతు ధర పొందాలని డిప్యూటీ తహసీల్దార్ జాన్ మహ్మద్ కోరారు. శుక్రవారం తిరుమలగిరి మున్సిపాలిటీ పరిధిలోని 8వ వార్డులో మెప్మా ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఆర్‌పీ రేణుక, చాగంటి రాములు, రఘునందన్‌రెడ్డి పాల్గొన్నారు.

అర్వపల్లి : రైతులు ధాన్యాన్ని ఆరబెట్టి శుభ్రం చేసి తెచ్చి మద్దతు ధర పొందాలని తహసీల్దార్ జక్కర్తి శ్రీనివాసులు కోరారు. తిమ్మాపురంలో ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన రెండు కేంద్రాలను శుక్రవారం ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్‌లు జీడి వీరస్వామి, పాలెల్లి సురేష్, ఏపీఎం మల్లేష్, సీసీ నగేష్, సంఘబంధం అధ్యక్షురాళ్లు బొడ్డు స్వప్న, కర్కాని శైలజ, వీఓఏలు విజయ, చంద్రకళ, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

నూతనకల్ : ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని మార్కెట్ కమిటీ చైర్మన్ తీగల గిరిధర్‌రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ నాగం జయసుధసుధాకర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో మణికంఠ ఎంఏసీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని వారు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ భూరెడ్డి కళావతిసంజీవరెడ్డి, బండపల్లి సాగర్, నకిరేకంటి వెంకన్న, గాజుల వెంకటయ్య, ఇమ్మారెడ్డి మహేష్‌రెడ్డి, మరికంటి రమేష్, బండపల్లి మహేష్, గుండెబోయిన సతీష్ తదితరులు పాల్గొన్నారు.

11ఎస్‌పిటి252 చివ్వెంల : కుడకుడలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఏపీడీ

చివ్వెంల : ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఏపీడీ సురేష్ అన్నారు. శుక్రవారం కుడకుడ గ్రామంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ధరావతు వీరన్న నాయక్, ఏపీఎం సైదయ్య, ఏఓ వెంకటేశ్వర్లు, నిర్వాహకులు సోమయ్య, కోటేశ్వరమ్మ, జానకమ్మ, నవీన్, సుదర్శన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

భారత రాజ్యాంగాన్ని మార్చేందుకు కుట్ర



నూతనకల్ : జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ అభియాన్ పాదయాత్రలో పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు

నూతనకల్ : భారత రాజ్యాంగాన్ని మార్చడం కోసం బీజేపీ కుట్రలు చేస్తోందని మండల కాంగ్రెస్ అధ్యక్షుడు నాగం సుధాకర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని జాల్‌తండా, బక్కహేమ్లాతండాలో జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ ర్యాలీ నిర్వహించారు. బీఆర్ అంబేద్కర్, మహాత్మాగాంధీ చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో జై బాపు, జై భీమ్ మండల కో ఆర్డినేటర్ నకిరేకంటి మధు, గుగులోతు కృష్ణ, భూరెడ్డి సంజీవరెడ్డి, రాజునాయక్, శంకర్‌నాయక్, బంటు బద్రి, దామోదర్‌నాయక్, నకిరేకంటి వెంకన్న, ఇమ్మారెడ్డి రాజబహదూర్‌రెడ్డి, ఎండీ జహంగీర్, ఇమ్మారెడ్డి మహేష్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రాజ్యాంగ పరిరక్షణకు కృషి చేయాలి

నాగారం : రాజ్యాంగ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కాంగ్రెస్‌పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆకుల బుచ్చిబాబు, మండల అధ్యక్షుడు తొడుసు లింగయ్య అన్నారు. శుక్రవారం పేరబోయినగూడెం, నర్సింహులగూడెం గ్రామాల్లో జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ కార్యక్రమంలో భాగంగా ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కడియం పరమేశ్వర్, పసుపులేటి వెంకట్‌రెడ్డి, పానుగంటి నర్సింహారెడ్డి, జాజుల వీరయ్య, యారాల ఇంద్రసేనారెడ్డి, ఆకుల ప్రతాప్, ఈదుల రమేష్‌చంద్ర పాల్గొన్నారు.



నాగారం : పేరబోయినగూడెంలో ర్యాలీ నిర్వహిస్తున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

సూర్యాపేట అర్బన్ : పట్టణంలోని పలు ప్రాంతాల్లో శనివారం విద్యుత్ సరఫరాలో అంతరాయం కలగనున్నట్లు సూర్యాపేట టౌన్ 1 ఏఈ సురేష్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. విద్యుత్ లైన్లకు అడ్డుగా ఉన్న చెట్ల కొమ్మలను తొలగిస్తున్నందున ఉదయం 8గంటల నుంచి 11 గంటల వరకు.. కూరగాయల మార్కెట్, గ్రంథాలయం, పోస్టాఫీస్ మెయిన్ రోడ్డు, సాయిబాబా గుడి, మున్సిపల్ కాంప్లెక్స్, పెద్ద మసీదు, ఆఫ్జల్ రైస్ మిల్లు, బొడ్రాయి బజార్, జనగామ రోడ్డు, అంజనాపురి కాలనీ, మానస నగర్, హౌసింగ్ బోర్డ్ ప్రాంతాలలో విద్యుత్‌కు అంతరాయం కలగనున్నట్లు తెలిపారు.

పెన్‌పహాడ్ : 11కేవీ లైన్లలో మరమ్మతులు, చెట్ల కొమ్మలు తొలగిస్తున్నందున శనివారం విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని ఏఈ శ్రీనివాస్ శుక్రవారం తెలిపారు. పెన్‌పహాడ్ సబ్‌స్టేషన్ పరిధిలో ఉన్న పెన్‌పహాడ్, మాచారం ఫీడర్ కింద ఉన్న గ్రామాలకు ఉదయం 7గంటల నుంచి 11గంటల వరకు అంతరాయం ఉంటుందని తెలిపారు.

నూతనకల్ : మండల కేంద్రంతోపాటు దిర్శనపల్లి, తాళ్లసింగారం విద్యుత్ సబ్‌స్టేషన్ పరిధిలోని పలు గ్రామాలకు శనివారం విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని ఏఈ ప్రణయ్ శుక్రవారం తెలిపారు. మండల కేంద్రంలోని సబ్ స్టేషన్ పరిధిలో చిల్పకుంట్ల, దిర్శనపల్లి సబ్‌స్టేషన్ పరిధిలో అల్లునూరు, మాచనపల్లి, తాళ్లసింగారం సబ్ స్టేషన్ పరిధిలోని తాళ్లసింగారం గ్రామాల్లో 11కేవీ విద్యుత్‌లైన్ మరమ్మతులు, చెట్ల కొమ్మల తొలగింపు కారణంగా ఉదయం 7గంటల నుంచి 11గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని తెలిపారు.

మద్దిరాల : రెడ్డిగూడెం సబ్‌స్టేషన్ పరిధిలోని మద్దిరాల, రెడ్డిగూడెం, రామచంద్రపురం, గుమ్మడవెల్లి గ్రామాలకు 11కేవీ విద్యుత్ వైర్ల మరమ్మతుల కారణంగా శనివారం ఉదయం 7గంటల నుంచి 11 గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగుతుంది ఏఈ రమేష్ శుక్రవారం తెలిపారు.

అర్వపల్లి : తీగలకు అడ్డుగా ఉన్న చెట్లకొమ్మల తొలగింపులో భాగంగా శనివారం అడివెంల, కొత్తగూడెం, తుంగగూడెం గ్రామాలకు ఉదయం 7గంటల నుంచి 11 గంటల వరకు విద్యుత్ సరఫరాను నిలిపివేస్తున్నట్లు ఏఈ శ్రీకాంత్ శుక్రవారం తెలిపారు.

నేడు నీటి సరఫరాలో అంతరాయం

సూర్యాపేట అర్బన్ : పట్టణంలో శనివారం నీటి సరఫరాలో అంతరాయం కలుగనున్నట్లు మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. పట్టణానికి నీటి సరఫరా జరిగే అవంతిపురం మిషన్ భగీరథ మోటార్లలో సంకేతిక సమస్య తలెత్తడం వల్ల నీటి సరఫరాలో అంతరాయం కలుగుతుందని, ప్రజలు సహకరించాలని కోరారు.

సెల్ టవర్ నిర్మించొద్దు

తుంగతుర్తి : తుంగతుర్తిలోని పోలీస్ స్టేషన్‌లో సెల్ టవర్‌ను నిర్మించవద్దని మాజీ సర్పంచ్ చర్లపల్లి మల్లమ్మ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీడీఓ శేషుకుమార్‌కు వినతిపత్రం అందజేసి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో కటకం వెంకటేశ్వర్లు, చర్లపల్లి సాయిలు, వడ్లకొండ శ్రీనివాస్, జలేందర్ పాల్గొన్నారు.

ఆర్థికసాయం అందజేత

నాగారం : నాగారం మండల కేంద్రానికి చెందిన పోతుగంటి సురేష్ ఇటీవల మరణించారు. కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకుడు కడియం పరమేశ్వర్ శుక్రవారం మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించి, రూ.10,000 ఆర్థికసాయం అందజేశారు. కార్యక్రమంలో కన్నెబోయిన వెంకటభిక్షం, అనంతుల వెంకటయ్య, బైరబోయిన సత్తయ్య పాల్గొన్నారు.